www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | శనివారం 1,ఆగస్టు, 2026

# వరస్ట్ వార్




2 లో..

-వ్యాపారులు "బేజార్"
- కస్టమర్స్ హుషార్
-కార్పొరేట్ వస్త్ర వ్యాపారుల మధ్య పోరు
- కొత్త షాపింగ్ మాల్ కి ఏర్పాటుకు ముందే షాక్
- భారీ ఆఫర్స్ పేరుతో మరో షాపింగ్ యాజమాన్యం ఎగ్జిబిషన్
- వందలాదిగా తరలివస్తున్న కస్టమర్స్
- కొత్త షాప్ ఓపెనింగ్ హడావిడి తగ్గించే దిశగా అడుగులు
- భద్రాచలంలో చర్చనీయంశంగా వస్త్ర వ్యాపారుల వార్

కార్పొరేట్ వ్యాపార సంస్థల మధ్య ఆధిపత్య పోరు వస్త్ర వ్యాపార వ్యవస్థను అతలా కుతలం చేస్తుంది. చట్టపరమైన లొసుగులను ఆసరాగా చేసుకుని పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కార్పొరేట్ వస్త్ర వ్యాపార రాజ్యం ఏకచత్రాధిపత్యాన్ని సాగిస్తుంది. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవంతులలో కార్పొరేట్ వస్త్ర వ్యాపారులు చేస్తున్న అరాచకం చిరు వ్యాపారుల పొట్ట కొట్టేలా ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన చట్టాలకు దూరంగా ఆ చట్టాలను తుంగలో తొక్కి భద్రాద్రి లో నిర్వహిస్తున్న వస్త్ర వ్యాపారాల మధ్య నెలకొని ఉన్న అనైతిక పోటీ సామాన్యుల వ్యాపారాలను రోడ్డున పడేస్తున్నాయి. తాజాగా భద్రాచలం కేంద్రంగా రెండు కార్పొరేట్ వస్త్ర వ్యాపార వ్యవస్థల మధ్య నెలకొని ఉన్న ఆధిపత్య పోరు ఒక్కసారిగా బహిర్గతమైంది. భద్రాచలంలో ప్రారంభం కానున్న ఓ కార్పొరేట్ షాపింగ్ మాల్ ను అణ గదొక్కే చర్యల్లో భాగంగా మరో కార్పొరేట్ సంస్థ ఆషాడం ఆఫర్ల పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ భద్రాద్రిలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది

- నివాస్ బట్టు..

## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ముందస్తు చర్యలతో సన్నద్ధంగా ఉండాలి.**
**: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



భద్రాద్రి న్యూస్ ములుగు : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద నీటితో నీటిమట్టం వేగంగా పెరుగుతున్నందున అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3లో

- పరిస్థితికి అనుగుణంగా సహాయక చర్యలు
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాసాలకు
- అందుబాటులోకి కంట్రోల్ రూమ్ సేవలు

గోదావరి వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా

## 24 గంటలూ అందుబాటులోనే



**భద్రాచలం, జూలై 31 (భద్రాద్రిన్యూస్ ):-**
భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మొదట విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల పరిస్థితి, మోటార్ల పనితీరును ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

అనంతరం కరకట్టపై నుంచి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్, స్నానఘాట్ల వద్ద పరిస్థితిని సమీక్షించారు. గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించరాదని, ప్రమాద ప్రాంతాల వద్ద నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

అలాగే కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై గోదావరి వరద నీరు ఎక్కడ వరకు చేరిందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , భద్రాచలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం వేగంగా పెరుగుతోందన్నారు. శుక్రవారం గోదావరి నీటిమట్టం 48.00 అడుగులకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు తెలిపారు .

లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.

వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చే ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి అవసరమైన సహాయక 4లో

# వరస్ట్ “వార్ “


















మొదటి పేజీ తరువాయి

భద్రాచలం కేంద్రంగా సాగుతున్న కార్పొరేట్ వార్ నడుమ ఏజెన్సీ చట్టాలు అపహాస్యం అవుతున్నాయి చట్ట విరుద్ధంగా నిర్మించబడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాల పునాదుల్లో 1/70 చట్టాన్ని కప్పేటేసి తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్న వ్యాపార వర్గాల మధ్య నెలకొంటున్న ఆధిపత్య పోరు ప్రజల్ని మభ్యపెడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతూ ముందుకు సాగుతోంది. భద్రాచలంలో అనుమతులకు విరుద్ధంగా కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాల్లో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ ను నిర్వహిస్తున్న వ్యాపారులు ఒకరినొకరు అణగ దొక్కుకునే చర్యలకు పాల్పడుతున్నారు. భద్రాచలం కేంద్రంగా ఆగస్టు ఒకటో తేదీన మరో అతిపెద్ద కార్పొరేట్ స్థాయి షాపింగ్ మాల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలంలో ప్రాచుర్యం పొందిన షాపింగ్ మాల్ యాజమాన్యం ఆషాడం ఆఫర్స్ పేరుతో ఓ పెద్ద ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఆఫర్ల ఎరతో ప్రజల్ని ఆకట్టుకునే పనిలో పడ్డారు. తమ షాపింగ్ మాల్ ఉన్నప్పటికీ అందులో కాకుండా ఒక ప్రత్యేకమైన ప్రాంతంలో ఎగ్జిబిషన్ తరహాలో ఏర్పాటుచేయడంతో వేలాది మంది జనం తండోపతండాలుగా హాజరై షాపింగ్ చేస్తున్నారు. నిత్యం లక్షల్లో వ్యాపారం ఎగ్జిబిషన్ ద్వారా సాగుతుంది.

### కొత్త షాపింగ్ మాల్ దెబ్బ కొట్టేందుకే

అయితే నూతనంగా ప్రారంభించే కార్పొరేట్ షాపింగ్ మాల్ ను దెబ్బకొట్టే చర్యల్లో భాగంగానే ఆషాడం ఆఫర్స్ పేరుతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఈ రెండు షాపింగ్ మాల్స్ కి సంబంధించిన వ్యాపారుల మధ్య గతం నుండి నెలకొని ఉన్న విభేదాల కారణంగా ఈ తరహాలో సాధింపు చర్యలు తీసుకుంటున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. ఎగ్జిబిషన్ పెట్టిన వ్యాపారులకు కార్పొరేట్ స్థాయి షాపింగ్ మాల్ ఉన్నప్పటికీ ప్రత్యేకించి ఓ ప్రాంతంలో స్టాల్స్ ఏర్పాటు చేయడం ఆగస్టు 1న ప్రారంభమయ్యే నూతన షాపింగ్ మాల్ కి షాక్ ఇచ్చేందుకే అనే చర్చలు తీవ్రంగా అనిపిస్తున్నాయి. రెండు కార్పొరేట్ శక్తులు కొట్టుకుంటూ సామాన్య వ్యాపారులని ఆషాడ మాసం సీజన్లో దెబ్బతీస్తున్నారని విమర్శ వినిపిస్తున్నాయి. ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సంబంధించి అనేక లొసుగులు లోపాలు ఉన్నాయని ఆరోపణ ఉన్నప్పటికీ చిన్నచిన్న ప్రత్యామ్నాయ అనుమతులతో ఏర్పాటు చేసేసారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎగ్జిబిషన్ కి వ్యతిరేకంగా కొందరు స్థానిక అధికారులకు మొరపెట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన కార్పొరేట్ వ్యవస్థ రాష్ట్ర స్థాయి అధికారుల ద్వారా ఇక్కడ తమకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు కూడా తీసుకున్నారని తెలుస్తోంది. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సంబంధించి చట్టాలు వ్యతిరేకించారు..? నిబంధనలు పాటించలేదు..? అనుమతులు తీసుకోలేదు.? అధికారులు చూస్తూ ఊరుకున్నారు.? ఇలాంటి విమర్శలు వస్తున్నప్పటికీ వాటిని పెద్దగా పట్టించుకునే వారే లేకుండా పోయారు. కాకపోతే బడా వ్యాపారుల మధ్య నెలకొన్న అణగదొక్కే చర్యలు కారణంగా ఎంతో మంది చిరు వ్యాపారులు నష్టపోవాల్సి వస్తుంది.

### చిరు వ్యాపారుల తీరు అలానే ఉంది

భద్రాచలంలో చిరు వ్యాపార తీరు కూడా పారదర్శకంగా లేదు. ఓ కార్పొరేట్ వస్త్ర వ్యాపార సంస్థ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తే సీరియస్ గా స్పందించలేకపోయారు. కొద్ది నెలల క్రితం ఈ ప్రాంతానికి చెందిన వస్త్ర వ్యాపారులు ఓ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తే నానా హంగామా చేసి మీడియాకెక్కి రచ్చ చేశారు. కానీ కార్పొరేట్ వ్యవస్థ చేస్తున్న ఎగ్జిబిషన్ పై మాత్రం ఎందుకు వస్త్ర వ్యాపారులు సీరియస్ గా స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. స్థానికులు ఎగ్జిబిషన్ పెట్టుకుంటే అభ్యంతరాలు వ్యక్తం చేసి నానా హడావుడి చేసి ఇప్పుడు కార్పొరేట్ ఎగ్జిబిషన్ దందాపై మౌనంగా ఉండటం పట్ల ఇక్కడ వ్యాపారులపై కూడా విశ్వసనీయత లేకుండా పోతుంది.

# నకిలీ బంగారంతో బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలను మోసం చేసిన ముఠా అరెస్ట్ : సిఐ సాగర్

**భద్రాద్రి న్యూస్ కారేపల్లి :** ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు ఆభరణాలను తయారు చేసి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలను,గోల్డ్ కొనుగోలు సంస్థలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి ఎస్సై గోపి ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు గుగులోతు సునీల్ ముందాడ రామచందర్ లను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు ధారావత్ రాకేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం... నిందితులు రాగితో ఆభరణాలను తయారు చేసి వాటిపై బంగారు పూత పూసి అసలైన బంగారంలా కనిపించేలా తయారు చేసేవారని, అనంతరం ఆ నకిలీ ఆభరణాలను వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు, ప్రైవేట్ గోల్డ్ కొనుగోలు సంస్థలను సైతం మోసం చేసి అక్రమంగా డబ్బు సంపాదించినట్లు విచారణలో తేలిందన్నారు.

ఇదే క్రమంలో రాంచందర్ యొక్క ఏజెంట్ అయిన సునీల్ తో ఇల్లందు ముత్తూట్ ఫైనాన్స్ లో 52 గ్రాముల బంగారం పెట్టించి 3.90 లక్షలు తీసుకున్నారని పేర్కొన్నారు. దానిని రిలీజ్ చేయించడానికి ప్లాన్ చేసి హైదరాబాద్ లోని "మన గోల్డ్ కంపెనీ ని సంప్రదించి వారియొక్క ప్రతినిధి ద్వారా 5.80 లక్షలు సునీల్ తీసుకొని మోసం చేసి పారిపోయారని వివరించారు. అట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను కారేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు.




ఈ కేసులో అరెస్టయిన నిందితుడి నుండి నేరం ద్వారా సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన తెలుపు రంగు వేర్నా కారు (రిజిస్ట్రేషన్ నం. టీఎస్04ఈహెచ్2616), రూ.15,000 నగదు, అలాగే నేరాలకు ఉపయోగించిన IQ కంపెనీ మొబైల్ ఫోన్ ను కారేపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసులో విచారణ అధికారి కారేపల్లి ఎస్సై గోపి, సహకరించిన కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ ను అభినందించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:** బంగారం తాకట్టు పెట్టే ముందు లేదా కొనుగోలు చేసే ముందు సంబంధిత ఆభరణాల స్వచ్ఛతను తప్పనిసరిగా పరీక్షించుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలు లేదా వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని, అదేవిధంగా ఎవరైనా బాధితులు ఉంటే సంప్రదించగలరని సిఐ ప్రజలను కోరారు.

# ముంపు బాధితులకు అండగా బిఆర్ఎస్






**భద్రాద్రి న్యూస్ వాజేడు :** వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు నిమగ్నం అవ్వాలని బి ఆర్ ఎస్ పార్టీ వాజేడు మండలం అధ్యక్షుడు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గోదావరి వరదలు కారణంగా ఇబ్బందులు పడే ప్రజలకు అండగా ఉంటూ వారికి అవసరమైన సహాయాన్ని సహకారాన్ని అందించాలన్నారు.మండల కేంద్రాన్ని గోదావరి వరద చుట్టుముట్టి లోతట్టు నివాసాలు పంపుకు గురయ్యే క్రమంలో సిరప్ చిన్న వెంకటరెడ్డి గారి ఇంటికి వరద చేరువవడంతో విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఇంట్లో ఉన్న సామాగ్రిని ట్రాక్టర్ వరకు తనే స్వయంగా మోసుకెళ్లి కుటుంబానికి ధైర్యా న్ని చెప్తూ వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తన సహకారాన్ని అందించినారు అధికారుల నిర్లక్ష్యం వైఖరిని ఎండగడుతూ ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్

**-3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!**

**భద్రాద్రి న్యూస్ ములుగు :**
రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో రాబోయే వర్షాల వల్ల దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు , సెప్టెంబర్ మరియు అక్టోబర్ 2026 ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఆగస్టు నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని , జులై చివరి వారంలోనే వర్షాల వల్ల రాబోయే రోజుల్లో వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 3 వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,514 మీం బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని,తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్య లు




తీసుకుంటున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలియపరిచినారు.

# మానవతా దృక్పథాన్ని చాటిన మీకోసం మేమున్నాం టీం



**భద్రాద్రిన్యూస్ , చర్ల :** కష్టమున్న ప్రతి చోట మేమున్నామంటూ భరోసానిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్న మీకోసం మేమున్నాం టీం మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకుంది. చర్ల సి ఆర్ కాలనీకి చెందిన వాబిలీలి సుందరి అనే మహిళ జ్వరంతో బాధపడుతూ వైద్యశాలకు వెళ్లిన నేపథ్యంలో అక్కడ పరీక్ష అనంతరం ఆమె కిడ్నీలు70 శాతం ఫెయిల్ అయినట్లుగా వైద్యులు తెలిపారు. చర్ల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న ఆమె భర్త వెంకటేశ్వర్లు మెరుగైన వైద్యమందించేదిశగా అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చర్ల మీ కోసం మేమున్నాం టీం స్పందించి బాధితురాలి వైద్యానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు చేపట్టింది అందులో భాగంగానే దాతల సహకారంతోరూ. 10500 సేకరించి శుక్రవారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లైన్ నీలిప్రకాష్ శే శట్టి సాంబశివరావు దొడ్డి సూరిబాబు ప్రతాప్ కవ్వాల రాము తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు చేపల వేట, ఈత వంటి కార్యకలాపాల కోసం నదులు, వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితులు మినహా రానున్న రెండు, మూడు రోజుల పాటు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800-425-7109కు సమాచారం అందించాలని సూచించారు. 24/7 టోల్ ఫ్రీ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపడతారని పేర్కొన్నారు. మండల, జిల్లా, గ్రామ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటిమట్టం వేగంగా పెరుగుతున్నందున అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి రామన్నగూడెం వద్ద గోదావరి నీటిమట్టం 75.47 అడుగులు (16.97 మీటర్లు) నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 73.32 అడుగులు (14.82 మీటర్లు), రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి 74.32 అడుగులు (15.82 మీటర్లు) కాగా, ప్రస్తుతం గోదావరి నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తోంది. మూడో ప్రమాద హెచ్చరిక స్థాయి 75.82 అడుగులు (17.32 మీటర్లు) కాగా, ప్రస్తుతం ఆ స్థాయికి అత్యంత చేరువలో ఉంది.

ప్రస్తుతం ఉన్న ప్రవాహ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గోదావరి పరివాహక ప్రాంతాల్లోని కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల అధికారులు ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

తుపాకులగూడెంలోని సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు మధ్యాహ్నం 2 గంటల వరకు 14,03,500 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, అంతే పరిమాణంలో నీటిని స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ ఫ్రీ ఫ్లో పరిస్థితిలో ఉందని తెలిపారు.

గోదావరి నీటిమట్టం పెరగడంతో జంపన్నవాగు, ఇతర వాగులు, లోతట్టు ప్రాంతాల్లో బ్యాక్‌వాటర్ ప్రభావం ఏర్పడే అవకాశం ఉన్నందున గతంలో ముంపునకు గురైన గ్రామాలు, ఆవాసాలు, ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గతంలో గుర్తించిన పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైతే ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

## గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు
# విద్యా సామగ్రి పంపిణీ






**భద్రాద్రి న్యూస్, వెంకటాపురం:** గిరిజన గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. టేకులబోరు, మంగవాయి, ముక్కునూరుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలుబాక, బర్లగొంద మరియు ఏదిర గ్రామాలలోని జి.ఎస్.ఎస్ చైల్డ్ కేర్ కేంద్రాలలో సుమారు 600 మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ మరియు పలకలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జీలు, స్టాఫ్, సంస్థ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రేస్ సర్వీస్ సొసైటీ నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమము ఆలు బాకా సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి గారు మరియు ఇంచార్జ్ రాయుడు సాధన మొరం దేవిడ్ మురవానిగూడెం రాయుడు జయరాజు టీచర్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు...
# భయం గుప్పెట్లో జనాలు

- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు
- ఇసుక లారీల సంచారంతో ప్రమాదాలు
- ప్రజా ఆరోగ్యానికి ముప్పు
- మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ

**భద్రాద్రి న్యూస్ మణుగూరు :**





మణుగూరు నుండి పగిదేరు వరకు ప్రధాన రహదారిపై నిత్యం సంచరిస్తున్న ఇసుక లారీల కారణంగా ప్రజా జీవనం అతలాకుతలం మవుతుందంటూ మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ధ్వజమెత్తారు. వందలాది లారీలు నిత్యం అత్యంత వేగంగా రహదారులపై సంచరిస్తుంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఇసుక లారీల కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నప్పటికీ నివారణ చర్యలు సక్రమంగా లేవన్నారు. ట్రాఫిక్ సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఆందోళన చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు అని విమర్శించారు. ఇసుక లారీల కారణంగా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే హక్కును కూడా కోల్పోతున్నారని ప్రశాంతంగా ప్రయాణాలు సైతం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్ళే పిల్లలు తిరిగి వచ్చేదాకా ఇంటికాడ తల్లిదండ్రులు ఆందోళనకరమైన పరిస్థితుల్లో ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మితిమీరిన వేగంతో నియంత్రణ లేని క్రమం తప్పని ఇసుక రవాణా తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం సాఫీగా ప్రశాంతంగా పట్టించుకోకుండా ఉంటున్నారని ఎద్దేవా చేశారు

# పారదర్శకంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

### ప్రతిపాదిత కొత్త కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి




**భద్రాద్రి న్యూస్ ములుగు :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కె. కృష్ణవేణి అధికారులను ఆదేశించారు.
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.
శుక్రవారం ములుగు మండలంలోని చింతకుంట, జగ్గన్నగూడెం గ్రామాల్లో ప్రతిపాదిత కొత్త పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన భవనాల స్థితిగతులు, ఓటర్లకు సులభంగా చేరుకునే వీలుందా లేదా, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వేచి ఉండేందుకు తగిన స్థలం, దివ్యాంగులు, వృద్ధులు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ర్యాంపుల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలింగ్ కేంద్రాల పరిధి, ఓటర్ల సంఖ్య, గ్రామాల భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల ప్రయాణ దూరం తగ్గేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.
పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఓటరుకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన, సులభమైన ఓటింగ్ వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదిత కేంద్రాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి, ఎన్నికలకు ముందే అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన ఎన్నికల నమోదు అధికారి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల సంఘం లక్ష్యాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్. విజయ భాస్కర్, బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ'కు బోనం... రైతన్నకు భరోసా!

- వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ముత్యాలమ్మకు మహిళల ప్రత్యేక మొక్కులు
- బ్రాహ్మణపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా బోనాల వేడుకలు

**మధిర భద్రాద్రి న్యూస్ జూలై 31:** పచ్చని పంటలతో పొలాలు కళకళలాడాలని... రైతు ఇంట ఆనందం వెల్లివిరియాలని... గ్రామంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని కోరుతూ బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెద్దపోలు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.
గత 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజల ఆరాధ్యదైవంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విరివిగా వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టాలు తొలగి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని వేడుకున్నారు.
డప్పుల చప్పుళ్లు, హారతులు, జైజై ధ్వనుల మధ్య సాగిన బోనాల ఊరేగింపు గ్రామస్థులను ఆకట్టుకుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. గ్రామ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# 24 గంటలూ అందుబాటులోనే

మొదటి పేజీ తరువాయి

చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎన్‌డీఆర్ఎఫ్ (NDRF), ఎస్‌డీఆర్ఎఫ్ (గ్రాణ=ఖీ), డీఆర్ఎఫ్ (DRF) బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.
ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఫోన్: 08744-241950, వాట్సాప్: 9392919743 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగరాదని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను లేదా 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసు సహాయం పొందాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో సమన్వయంతో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ ఎస్సీ మహేశ్వర రావు, దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, డిడి ఆర్ఎఫ్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.1.80 కోట్లతో రేగళ్ళ పెద్ద తండా-మునియా తండా

# హై లెవెల్ బ్రిడ్జి

**శంకుస్థాపన చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

**గ్రామ అభివృద్ధికి సమగ్ర వినతిపత్రం అందజేత**



**కొత్తగూడెం అర్బన్, జూలై 31 (భద్రాద్రిన్యూస్ ):** రేగళ్ళ పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేగళ్ళ పెద్ద తండా నుండి మునియా తండా వెళ్లే ప్రధాన రహదారిపై రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 0/100 హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం రేగళ్ళ పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ గారు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు.

సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. వినతిపత్రంలో ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన రైతులకు పట్టా హక్కులు కల్పించడం, కేటీపీఎస్ మరియు ఎన్ఎండీసీ/నవభారత్ పరిశ్రమల సమీపంలో గ్రామం ఉన్నందున సీఎస్ఆర్ (జూ=) నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం, అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణం, గ్రామంలో డ్రైనేజీల నిర్మాణం, గట్టుమల్ల ఆర్ �ڈ బి రోడ్ నుండి మునియా తండా వరకు బీటీ రోడ్డు, ఆశ్రమ హాస్టల్ నుండి శేఖరం బంజారా రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అలాగే రేగళ్ల చెరువు నుండి కరకవాగు వరకు వేస్తున్నటువంటి బీటి రోడ్డు షోల్డర్ ఇరువైపులా చెరువు మట్టి వాడుతున్నారని నాణ్యత పరిణామాలోపం ప్లాస్టిక్ ఇండెక్స్ 6 శాతం కంటే తక్కువ ఉండదని భవిష్యత్తులో రోడ్డు కుంగిపోయే అవకాశం ఉందని ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులతో విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, అన్ని పనులు పూర్తయ్యే వరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో దూదియా తండా సర్పంచ్ బానోత్ రమేష్ ,బాబుజి తండా సర్పంచ్ హాతిరాం , ట్రైబల్ డీఈ శ్రీకాంత్ ఎమ్మార్వో , ఎంపీడీవో , ఎస్ఐ , ఉపసర్పంచ్ సునీత , వార్డు సభ్యులు మోహన్ , సీతారాం , నూనావత్ శంకర్ , ధారావత్ ధూమ్లా , సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళి




**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ :** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంప రాంబాబు,”ఉద్యమకారుడు చిడెం రవికుమార్” మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడుంబా శ్రీను, వేల్పురి లక్ష్మీనారాయణ, గడ్డం వివేక్ బట్టా నాగేంద్రబాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కామరాజు మృతి పట్ల మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ సంతాపం



**మణుగూరు, జూలై 31:** మణుగూరు మండలంలోని తిర్లాపురం గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు కామరాజు అనారోగ్య సమస్యతో మృతి చెందడం పట్ల మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కామరాజు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని, గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం సీపీఐ పార్టీకి, కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## గోదావరి వరదల నేపథ్యంలో కడేకల్, టేకులగూడెం గ్రామాల్లో ముందస్తు ఆరోగ్య శిబిరాలు

**భద్రాద్రి న్యూస్ వాజేడు :** పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వాజేడు మండలం పరిధిలోని కడేకల్ మరియు టేకులగూడెం గ్రామాలలో గోదావరి వరదల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ గారి ఆధ్వర్యంలో ముందస్తు ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి.

ఈ శిబిరాలలో వరదల అనంతరం సంభవించే ఆరోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, తాగునీటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, హిమోగ్లోబిన్, గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అలాగే అవసరమైన ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేసి, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, శుభ్రమైన నీరు తాగడం, వరద నీటిలో నడవకుండా జాగ్రత్తలు పాటించడం, ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, అతిసారం (డయేరియా), కలరా, లెప్టోస్పిరోసిస్ వంటి వరదల అనంతరం ఎక్కువగా వచ్చే వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు.

**ప్రజలకు ఇచ్చిన ముఖ్య సూచనలు:**

**– మరిగించి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన తాగునీటినే ఉపయోగించాలి.**

**– ఆహారాన్ని తాజాగా వండి వేడిగా తీసుకోవాలి.**

**– నిల్వ నీరు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.**

**– దోమల నివారణకు దోమతెరలు, దోమల నివారణ సాధనాలు ఉపయోగించాలి.**

**– చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలి.**

**– జ్వరం, వాంతులు, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలి.**

**ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, గోదావరి వరదల సమయంలో ప్రజలు ఆరోగ్యపరంగా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం సూచిస్తున్న అన్ని జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.**

ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎజుూ వేణుగోపాలకృష్ణ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పడవ సహాయంతో అత్యవసర పునరుద్ధరణ చేపట్టిన టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు

**భద్రాద్రి న్యూస్ వాజేడు**

గోదావరి నదిలో బ్యాక్‌వాటర్ భారీగా పెరగడంతో వాజేడు మండల పరిధిలోని 11 కేవీ గుమ్మడిదొడ్డి ఫీడర్ కింద ఉన్న ఏరియల్ బంచ్డ్ లైన్ (ూా+ూ) పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు (ఋ=లు) నీట మునిగిపోయాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు వెంటనే అప్రమత్తమై, ములుగు సూపరింటెండింగ్ ఇంజనీర్ పర్యవేక్షణలో, ఏటూరునాగారం డివిజన్ డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో, వాజేడు అసిస్టెంట్ ఇంజనీర్ మరియు ముగ్గురు సిబ్బంది పడవ సహాయంతో నీట మునిగిన ప్రాంతాలకు చేరుకుని అత్యవసర చర్యలు చేపట్టారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నీటిలో మునిగిన 14 ఏజీఎల్ డీటీఆర్‌లను విద్యుత్ వ్యవస్థ నుంచి వేరు (డిస్‌కనెక్ట్) చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా విద్యుత్ సరఫరాను విజయవంతంగా పునరుద్ధరించారు. దీంతో ధూలాపురం, సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి, ఇప్పగూడెం, చీకుపల్లి, పెద్ద గొల్లగూడెం, చెరుకూరు, శ్రీరాచ నగర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా తిరిగి పునరుద్ధరించబడింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రజలు నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ఏవైనా విద్యుత్ సంబంధిత అత్యవసర సమస్యలు గమనించిన వెంటనే టీజీఎన్‌పీడీసీఎల్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**భద్రాద్రి న్యూస్ భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన జాడి మెంగయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కుంజ సత్యవతి సేవ ఫౌండేషన్ అండగా నిలిచింది. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటికే ఆయన భార్య గత 18 సంవత్సరాలుగా వెన్నెముక సంబంధిత సమస్యతో మంచానికే పరిమితమై ఉండటంతో కుటుంబ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యంతో పాటు కూరగాయల కొనుగోలు కోసం రూ.2,000 ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయం చేసి మానవత్వాన్ని చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, కుంజా సంతోష్, పండా అమృతరావు (అంబు), శీలం నాగరాజు, చంటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి**



**భద్రాద్రిన్యూస్ వాజేడు:**
నిలువ నీడలేని చెన్నం రాజుకు వెంటనే ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసిన టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి..... గురువారం రాత్రి రాత్రి షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తిగా దగ్ధమై రోడ్డు పాలైన చెన్నం రాజ్ కుటుంబాన్ని టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించి చెన్నం రాజు కుటుంబానికి వారానికి సరిపడా సరుకులు మరియు నిత్యవసర సరుకులు గిన్నెలు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం ని అందజేశారు చెన్నం రాజుకు మనోధైర్యాన్ని నింపుతూ ప్రభుత్వం తక్షణమే చెన్నం రాజుకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేసి వారి జీవనోపాధి అయిన ఫోటోగ్రాఫర్ కు సంబంధించిన కెమెరాలు ల్యాప్టాప్ కంప్యూటర్ సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలిపోయినందున అతని జీవనోపాధికి ప్రభుత్వం తక్షణ సహా యాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముడిగ. తిరుపతి యాదవ్, మాజీ ఎంపీటీసీ గొంది రమణ రావు ,ఎస్సీ సెల్ నాయకులు చెన్నం.సాంబశివరావు, చెన్నం సమ్మయ్య సీనియర్ నాయకులు తల్లడి వెంకటేశ్వర్లు జాపాకుల తాతారావు యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్, శగం ప్రశాంత్ ,కుడుముల చంటి బోదబోఇన సత్యం , మాజీ ఉప సర్పంచ్ కల్లూరి సతీష్ పాల్గొన్నారు

# గుమ్మడిదొడ్డిని చుట్టుముట్టిన గోదావరి





**-SC కాలనీ జలమయం**
**- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సహాయక చర్యలు**
**- - సురక్షిత ప్రాంతాలకు ప్రజలు తరలింపు**
**భద్రాద్రి న్యూస్ వాజేడు**

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు క్రమంగా పెరుగుతుండడంతో ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామాన్ని గోదావరి చుట్టుముట్టింది. ప్రత్యేకించి గ్రామంలోని రాజ కాలనీ పూర్తిగా వరద నీటిలో చిక్కుకుంది.
ఛత్తీస్‌గఢ్‌లో ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో అధికారులు గోదావరికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.
వరద సమాచారం అందుకున్న వెంటనే వాజేడు పోలీస్ SI జక్కుల సతీష్ ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ సహకారంతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. ముంపునకు గురైన కుటుంబాలను సురక్షితంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. బాధితులకు నిత్యావసర వస్తువులు, వసతులు కల్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ భరత్ కుమార్ మాట్లాడుతూ, గోదావరి వరదల వల్ల ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని" కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచించారు.

# డివిజనల్ పరిపాలన అధికారి సేవలు చిరస్మరణీయం

**-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**
**భద్రాద్రి న్యూస్ ములుగు**




డివిజనల్ పరిపాలన అధికారిగా అల్లోజు రమాదేవి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సహచర ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డివిజనల్ పరిపాలన అధికారి అల్లోజు రమాదేవి మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. విధి నిర్వహణలో ఎదురైన సవాళ్లను అధికారుల మార్గదర్శకత్వం, సహచర ఉద్యోగుల సహకారంతో అధిగమించగలిగానని తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అల్లోజు రమాదేవిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏవో అల్లం రాజ్ కుమార్, మహేష్ బాబు,వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ ఏరియాలో డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి న్యూస్ భద్రాచలం :**
భద్రాచలం ఇండస్ట్రియల్ ఏరియాలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలన

## - నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి - అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి న్యూస్ భద్రాచలం:**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విస్తా కాంప్లెక్స్, కరకట్ట డ్రైనేజీ స్లూయిస్‌లను సందర్శించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్‌లో ఉన్న షాపులను తొలగించాల్సి ఉందని అధికారులు తెలియజేయగా, అక్కడి వ్యాపారులు ఎమ్మెల్యేను కలిసి పుష్కరాల సమయంలో తమకు ప్రత్యామ్నాయంగా వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ గారు, పంచాయతీ కార్యదర్శి సి. హెచ్. శ్రీనివాసరావు గారు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్ గారు, ఇరిగేషన్ ఈఈ, పోలీసు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తం

## లోతట్టు ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం






**భద్రాచలం, జూలై 31 భద్రాద్రిన్యూస్ :**

భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, గోదావరి కరకట్ట, స్నాన ఘాట్లు, వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, గోదావరిలో వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నందున జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి స్నాన ఘాట్లు, నదీ తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, ఇతర పర్యాటక ప్రాంతాల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను గోదావరిలోకి అనుమతించవద్దని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారుల వివరాలను సేకరించి, వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ నదిలో చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న డిడిఆర్ఎఫ్ బృందాలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ప్రతి పోలీసు వాహనంలో లైఫ్ బోయ్‌లు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర విపత్తు నిర్వహణ పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అత్యవసర సమాచారం, ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంతమైన సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులు ఎస్‌డీఆర్ఎఫ్ , డీడీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

# గోదావరి వరదల మధ్య గర్భిణీ ని సురక్షితంగా తరలించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

**భద్రాద్రి న్యూస్ ములుగు :**

గోదావరి నది వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ గర్భిణిని ఎన్డీఆర్ఎఫ్ (చీణ=ఖీ) బృందం పడవ ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించింది. వరద నీటి కారణంగా రోడ్డు మార్గం పూర్తిగా తెగిపోవడంతో గర్భిణిని అత్యవసరంగా వైద్య సేవలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రత్యేక పడవలో నదిని దాటించారు. అనంతరం ఆమెను 108 అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ప్రాధాన్యత ఆధారంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వరద నీటిలోకి వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం సమయస్ఫూర్తితో




స్పందించి గర్భిణిని సురక్షితంగా తరలించడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# ఉగ్ర గోదావరి

- భద్రాద్రి ములుగు జిల్లాల్లో రెడ్ అలర్ట్
- భద్రాచలం -రామన్నగూడెం లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- కలెక్టర్ ఎస్పీల పర్యవేక్షణలో వరద సమీక్షలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు వార్నింగ్
- పునరావాస కేంద్రాలకు తరలింపు
- జలదిగ్బంధనంలో ఏజెన్సీ
- రాకపోకలకు అంతరాయం
- అప్రమత్తమైన అధికారులు
- సహాయక చర్యల్లో నిమగ్నం





**భద్రాద్రి న్యూస్ ములుగు /భద్రాద్రి :** ములుగు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ప్రమాదపరితంగా పెరుగుతూ వస్తున్న గోదావరి ఉధృతి కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు గాను అధికారం అంతరంగా అప్రమత్తమైంది. రెండు జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు ఎస్పీలు క్షేత్రస్థాయి పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు. ఎక్కడికక్కడ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వరద సహాయక చర్యలకు సన్నద్ధం చేశారు. అటు భద్రాచలం రామన్నగూడెం వద్ద శుక్రవారం రాత్రి రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరాన్ని బట్టి ఎక్కడికక్కడ పునరావాస కేంద్రాల ఏర్పాట్లు యంత్రాంగం నిమగ్నమైంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల మండలాలు జలదిగ్బంధనంలో చిక్కుకొని బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాయి. రెండు జిల్లాల్లో పలు వంతెనలు రహదారుల పైకి వరద నీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి. గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో పాల్గొనాలంటూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో స్వయంగా జిల్లా కలెక్టర్లు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని పర్యవేక్షణ చేస్తున్నారు. కొన్నిచోట్ల వరదలుచుకున్న బాధితులను పోలీస్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అటు ములుగు జిల్లాతో పాటు ఇటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైతం గోదావరి వరద ప్రమాద స్థాయి వైపు పయనిస్తుండడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా భద్రాచలం వద్ద వేగంగా గోదావరి పెరుగుతూ రెండో ప్రమాదమే తరిగిన దాటి ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కలెక్టర్ భద్రాచలం చేరుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టాలని వరద బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలంటూమంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. రెండవ ప్రమాద హెచ్చరికను సైతం దాటి గోదావరి ప్రవహిస్తూ ఉండడంతో సహాయక కార్యాచరణ పై అధికారుల దృష్టి సారించారు. ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజల సైతం అధికారుల సూచనల వేరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు తప్పనిసరిగా అధికారులు సూచించిన విధంగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల ంటున్నారు. ములుగు జిల్లాలోని లక్నవరం బొగత రామప్ప చెరువులతోపాటు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాద భరితంగా మారాయి దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శన నిమిత్తం వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శనలను నిలుపుదల చేశారు ముఖ్యంగా బొగత వైపు పర్యాటకులు ఎవరు రావద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు.








చర్ల మండలంలో గోదావరిలో చిక్కుకున్న 44 మందిని చర్ల సిఐ నేతృత్వంలో పోలీస్ బృందం కాపాడింది. అదే మండలంలో ఇసుకరీచుల చెక్కుకున్న బాధితుల సైతం కాపాడగలిగారు

## గోదావరి వరద పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్

భద్రాచలం గోదావరి కరకట్ట ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అన్ని రక్షణ చర్యలను అప్రమత్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.